ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పట్టభద్రులయిన విద్యార్థులు క్యాంపస్ జీవితం జ్ఞాపకాలను పదిలంగా దాచుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవంలో అన్నారు.
2. UPI ఇకపై కూడా వినియోగదారులకు ఉచితంగానే అందుబాటులో ఉంటుందని భారత చెల్లింపుల సంస్థ తెలిపింది.
3. హిమాచల్ ప్రదేశ్ లో ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మరణించారు.
4. కేరళలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అస్సాంలో వరద పరిస్థితి తీవ్రంగా కొనసాగుతోంది.

**PM IIT DELHI CONVOCATION:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, నేడు పట్టభద్రులవుతున్న విద్యార్థులు కేవలం తమ విద్యను పూర్తి చేయడం లేదని, జీవితంలో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నారని అన్నారు. విద్యార్థులు తమ క్యాంపస్ జీవితపు జ్ఞాపకాలను రాబోయే రోజుల్లో ఎంతో మిస్ అవుతారని, కాబట్టి ప్రతి క్షణాన్ని పూర్తిగా ఆస్వాదించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్న విద్యార్థులందరికీ ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలుపుతూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

**బైట్ ... నరేంద్రమోదీ, ప్రధానమంత్రి**

ప్రధానమంత్రి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు 587 మంది పీహెచ్‌డీ స్కాలర్స్ తో సహా మొత్తం మూడు వేల మందికి పైగా పట్టభద్రులైన విద్యార్థులను ఆయన ఉద్దేశించి ప్రసంగించారు. పరిశోధన, నూతన ఆవిష్కరణల రంగాలకు ఐఐటీ ఢిల్లీ ఎల్లప్పుడూ గొప్ప సహకారం అందించిందని

ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా పేర్కొంటూ, ఈ ప్రముఖ సంస్థ విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉండేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో ఐఐటీ ఢిల్లీ డైరెక్టర్ రంగన్ బెనర్జీ మాట్లాడుతూ... ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్, శంకర్ దయాళ్ శర్మ గోల్డ్ మెడల్ పర్ఫెక్ట్ టెన్ గోల్డ్ మెడల్స్ వంటి సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకమైన పురస్కారాలను ప్రధానమంత్రి ప్రదానం చేస్తారని తెలిపారు. అలాగే, ఐఐటీ ఢిల్లీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హై-పెర్ఫార్మెన్స్ సూపర్‌కమ్యూటింగ్ సౌకర్యం అయిన 'పరమ్ ప్రజ్ఞ'ను ప్రధాని రిమోట్ ద్వారా ప్రారంభిస్తారని, ఇది AI, డేటా సైన్స్, అధునాతన కంప్యూటింగ్ రంగాలలో సంస్థ సామర్థ్యాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 18 నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేయడం ద్వారా ఐఐటీ ఢిల్లీ జాతీయ విద్యా, పరిశోధన సహకార నెట్‌వర్క్‌ను ప్రారంభించిందని, దీనివల్ల అకడమిక్ ఎక్స్ఛేంజ్, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు మెరుగవుతాయని డైరెక్టర్ తెలిపారు. అదనంగా, 30 దేశాల నుండి మొత్తం 88 క్రియాశీల అంతర్జాతీయ ఒప్పందాలు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో పరిశోధనలకు మార్గం సుగమం చేస్తున్నాయని ఆయన వెల్లడించారు.

NSD

**JITENDRA - QUANTUM COMMUNICATION:**

భారతదేశం కేవలం మూడు సంవత్సరాలలోపే వెయ్యి కిలోమీటర్లకు పైగా సురక్షిత క్వాంటమ్ కమ్యూనికేషన్‌ను సాధించి, ప్రణాళికాబద్ధమైన కాలమ్‌కంటే చాలా ముందే పురోగతిని ప్రదర్శించిందని సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. కొత్తఢిల్లీలో జరిగిన 3వ ఇండియా ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బ్యాకింగ్ రంగం, ఆర్థిక సంస్థలు, టెక్నాలజీ కంపెనీలు స్టార్టప్‌ల మధ్య సన్నిహిత సహకారం ద్వారా భారతదేశ ఫిన్‌టెక్ రంగం దేశ ఆర్థిక పరివర్తనకు కీలకమైన చోదక శక్తిగా అవతరించిందని డాక్టర్ సింగ్ అన్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ద్వారా భారతదేశం ఒక తెలివైన, సురక్షితమైన విశ్వసనీయమైన ఆర్థిక పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని ఆయన పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్ విశ్వసనీయ డిజిటల్ ఆవిష్కరణల ద్వారా దేశ ఫిన్‌టెక్ వృద్ధి తదుపరి దశ రూపుదిద్దుకుంటుందని ఆయన చెప్పారు. భారతదేశ సాంకేతిక

పురోగతిని ప్రస్తావిస్తూ, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సింగ్ క్వాంటమ్ మెటీరియల్స్ అనే నాలుగు వర్టికల్స్‌లో క్వాంటమ్ టెక్నాలజీలపై పెట్టుబడులు పెడుతున్న ఎంపిక చేసిన దేశాల జాబితాలో నేషనల్ క్వాంటమ్ మిషన్ భారతదేశానికి సముచిత స్థానం కల్పించిందని డాక్టర్ సింగ్ వెల్లడించారు.

NSD

**JH STUDENT PROTEST**:

JPSC, JSSC పరీక్షలలో అవకతవకలు జరిగాయంటూ తలెత్తిన నిరసనల నేపథ్యంలో , ఝార్ఖండ్ ప్రభుత్వం, విద్యార్థుల ప్రతినిధుల మధ్య మొదటిసారిగా చర్చలు జరిగాయి. రాంచీలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఈ సమావేశం ప్రారంభమైంది. విద్యార్థులు, ఉద్యోగార్థులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎనిమిది మంది సభ్యుల ప్రతినిధి బృందం ప్రభుత్వ అధికారులతో చర్చలు జరుపుతోంది. పరీక్షలలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా గత రెండు వారాలుగా రాష్ట్ర రాజధానిలో జరిగిన నిరసనల తర్వాత ఈ చర్చలు జరుగుతున్నాయి. ప్రభుత్వం, విద్యార్థుల ప్రతినిధి బృందం మధ్య మొట్టమొదటి అధికారిక సమావేశం నిన్న సాయంత్రం జరిగింది.

NSD

**UPI**

ఇక పై కూడా వినియోగదారులకు ఉచితంగానే అందుబాటులో ఉంటుందని భారత చెల్లింపుల సంస్థ తెలిపింది. ఎటువంటి చెల్లింపు ఛార్జీలు లేకుండా ప్రతి భారతీయుడు వారి రోజువారీ డిజిటల్ చెల్లింపులు జరపవచ్చని పేర్కొంది. డిజిటల్ చెల్లింపులు స్వీకరించే చిరు వ్యాపారులకు కూడా ఎలాంటి ఛార్జీలు వర్తించవని తెలిపింది. UPI విశ్వసనీయతను నిలిపేందుకు బ్యాంకులు, ఫిన్-టెక్ సంస్థలు, NPCI, RBI లు టెక్నాలజీ, సైబర్-సెక్యూరిటీ, మోసాల నిర్మూలన, ఆవిష్కరణల పై దృష్టి సారిస్తున్నాయని పేర్కొంది.

NSD

**AMIT SHAH-NUCFDC OFFICE:**

కేంద్ర హోం, సహకార మంత్రి అమిత్ షా ఈరోజు ముంబైలో నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లిమిటెడ్ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. మహారాష్ట్రకు

చెందిన స్టేట్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ ఫెడరేషన్లు జిల్లా సంఘాల ప్రతినిధులతో కూడా హోంమంత్రి సమావేశమవుతారు. ఈ కార్యక్రమంలో NUCFDC నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ మధ్య అవగాహన ఒప్పందం కుదురుతుంది. అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో సైబర్ భద్రత, సాంకేతిక సామర్థ్యాలు సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో ఈ సహకారం కీలక పాత్ర పోషిస్తుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో కలిసి అమిత్ షా తదనంతరం బీఎస్ఈ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌కు హాజరుకానున్నారు. అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుల సైబర్ భద్రతను బలోపేతం చేయడానికి ఆయన ఒక సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ ను కూడా ప్రారంభిస్తారు.

NSD

**HEALTH- ABDM OPD:**

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద నేషనల్ హెల్త్ అథారిటీకి చెందిన 'స్కాన్ అండ్ షేర్' సేవ 25 కోట్ల ఓపీడీ (OPD) రిజిస్ట్రేషన్ల మైలురాయిని దాటింది. అక్టోబర్ 2022లో ప్రారంభమైన ఈ సేవ ద్వారా క్యూఆర్-కోడ్ (QR code) స్కాన్ చేసి ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌ను డిజిటల్‌గా పూర్తి చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు 756 జిల్లాల్లోని 30,800 ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో ఈ సేవ అందుబాటులో ఉంది. వీటిలో 24,000లకు పైగా ప్రభుత్వ ఆసుపత్రులు, 6,481 ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయి. సగటున ప్రతిరోజు దాదాపు నాలుగు లక్షల మంది రోగులు ఓపీడీ రిజిస్ట్రేషన్ కోసం ఈ సేవను ఉపయోగిస్తున్నారు.

NSD

**J&K: AMARNATH YATRA SUSPENDED**:

జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై పలు చోట్ల ప్రతికూల వాతావరణం, రోడ్ల పరిస్థితి బాగోలేకపోవడం వల్ల జమ్మూ నుండి బాల్తాల్ వైపు వెళ్లే శ్రీ అమర్‌నాథ్ జీ యాత్రను నేడు తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే, బాల్తాల్ నుండి పవిత్ర గుహ మందిరం వైపు సాగే యాత్ర మాత్రం యథావిధిగా కొనసాగుతోంది. ఉదయం నుండి 1,200 మందికి పైగా భక్తులు దైవదర్శనం చేసుకున్నారు. ఇప్పటికే దర్శనం పూర్తి చేసుకున్న యాత్రికులను బాల్తాల్ నుండి బయలుదేరి జమ్మూ వైపు వెళ్లేందుకు అనుమతించారు.

NSD

**HP-ACCIDENT**

హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లాలో సంభవించిన ప్రైవేట్ బస్సు ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మరణించగా, మరో 11 మంది గాయపడ్డారు. చురాహ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిస్సా పోలీస్ స్టేషన్ పరిధిలోని బైరాగఢ్ వద్ద ఉన్న చలువంజ్ మోర్ సమీపంలో ఈ ఉదయం ఈ ప్రమాదం జరిగింది.

NSD

**KERALAM-ORANGE ALERT:**

కేరళలోని అన్ని జిల్లాల్లో ఈరోజు కూడా వర్షపు హెచ్చరికలు కొనసాగుతున్నాయి. ఏడు జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేయబడింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఏడు రోజులకు పైగా వర్ష హెచ్చరికలు కొనసాగుతున్నాయి. ఈరోజు విడివిడిగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తూ కాసర్‌గోడ్, కన్నూర్, వాయనాడ్, కోజికోడ్, కొట్టాయం, అలప్పుజ పతనంతిట్ట జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. మిగిలిన అన్ని జిల్లాల్లో యెల్లో అలర్ట్ అమల్లో ఉంది. అలాగే కేరళ, లక్షద్వీప్‌లలో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అర్ధరాత్రి నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి.

NSD

**NT ASSAM-FLOOD:**

అసోంలో వరద పరిస్థితి నేడు కూడా తీవ్రంగానే ఉంది, దీంతో మృతుల సంఖ్య 98కి చేరింది. అయితే, వరద ప్రభావిత జిల్లాల సంఖ్య 13కి తగ్గగా, వరద బాధితుల సంఖ్య 1.55 లక్షలకు పైగా పడిపోయింది. అసోం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ప్రకారం, తాజాగా చరైడియో జిల్లాలో ఒక మరణం నమోదైంది. జమ్మూ - కాశ్మీర్ లోని బోర్డర్ జిల్లా అయిన పూంచ్ జిల్లా అధికారులు, హర్ ఘర్ తిరంగా ప్రచారంతో పాటు , ఫేజ్-3 లో భాగంగా ఆగష్టు 9 నుండి 17 వరకు వారం పాటు వందేమాతరం 150వ వార్షికోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. జిల్లా ప్రధాన కార్యాలయాలు, సబ్ డివిజన్లు, తెహసీల్స్, బ్లాకులు, పంచాయతీ స్థాయిలలో దేశ భక్తి పెంచే , ప్రజా భాగస్వామ్యంతో కూడిన కార్యక్రమాలను నిర్వహించేలా ప్రణాళిక రూపొందుతుందని జమ్మూ ఆకాశవాణి విలేఖరు నివేదించారు.

NSD

**RABINDRANATH THAKUR**

నోబెల్ బహుమతి గ్రహీత, మన జాతీయ గీత రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ (ఠాకూర్) 85వ వర్ధంతి సందర్భంగా దేశం ఆయనను స్మరించుకుంటోంది. గురుదేవులుగా ప్రసిద్ధులైన ఆయన బెంగాలీ కేలండర్‌లోని 22 శ్రావణ మాసానికి అనుగుణంగా 1941 ఆగస్టు 7న తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌తో పాటు దేశవ్యాప్తంగా ప్రజలు ఈ కవి, తత్వవేత్త, సంగీతకారుడు, ఆసియా తొలి నోబెల్ బహుమతి గ్రహీతకు ఘన నివాళులు అర్పిస్తున్నారు. ల్‌కతాలోని రవీంద్రనాథ్ ఠాగూర్ పూర్వీకుల ఇల్లయిన జోరాసంకో ఠాకూర్‌బారీలో, శాంతినికేతన్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఆయన జీవితం, రచనలపై కవితా పఠనం, సంగీతం, చర్చలు జరుగుతున్నాయి. గురుదేవుల పాటలు, కవితలు, రచనలు బెంగాలీ సంస్కృతిపై తీవ్ర ప్రభావం చూపాయి. అంతేకాకుండా భారతదేశ సాహిత్య వారసత్వంలో అవి చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఆయన కేవలం ఒక కవిగానే కాకుండా, తన మానవతావాద ఆదర్శాలు, కళాత్మక ప్రతిభతో సాంస్కృతిక గుర్తింపును రూపుదిద్దుతూ, కొత్త తరాలకు స్ఫూర్తినిచ్చే ఒక దూరదృష్టి గల వ్యక్తిగా ఎప్పటికీ స్మరించబడతారు.

NSD

**PM IIT DELHI CONVOCATION (EARLY)**

Prime Minister Narendra Modi is addressing the 57th convocation ceremony of IIT Delhi. The Prime Minister said that students graduating today are not merely completing their education but are beginning a new chapter in their lives. Mr Modi urged the graduating students to live the moment to the fullest, as they would cherish and miss the memories of their campus life in the years to come. The Prime Minister congratulated the graduating students and wished them success as they embark on a new journey.

**HP-ACCIDENT**

Seven people were killed and 11 others injured in a private bus accident in Chamba district of Himachal Pradesh this morning. The accident occurred near Chaluanj Mor at Bairagarh under Tissa police station in the Churah Assembly constituency. According to the State Emergency Operation Centre, the accident took place at around 7:15 AM today, Saturday. Preliminary information suggests that the private bus was travelling from Bairagarh towards Chamba when it went off the road near Chaluanj Mor and fell onto another road below. Six of the injured have been referred to Pandit Jawaharlal Nehru Government Medical College and Hospital, Chamba, for further treatment. Superintendent of Police, Chamba, Vijay Saklani said that immediately after receiving information about

the accident, police personnel were rushed to the spot. Relief and rescue operations were launched after the police team reached the site.

The cause of the accident is being investigated. The identities of the seven people who lost their lives in the accident are yet to be ascertained.

Teams from different departments have been deployed at the accident site to carry out search and rescue operations.

**PM HP-ACCIDENT**

Prime Minister Narendra Modi expressed grief over the loss of lives due to a mishap in Chamba, Himachal Pradesh. In a social media post, Mr Modi condoled the families who have lost their loved ones in the incident. He also wished for the swift recovery of those injured.

**UPI**

Payments Council of India (PCI) has announced that UPI will continue to be free for consumers. In a statement, the PCI affirmed that every Indian can continue to make instant digital payments without any transaction charges. It also noted that small merchants will not be charged for accepting digital payments. The PCI added that banks, fin-tech companies, NPCI, and the RBI have been investing in technology, cyber-security, fraud prevention, and innovation to maintain UPI's reliability.

**JAMMU AND KASHMIR**

In Jammu and Kashmir, the District Administration of border district Poonch will organise a week-long series of programmes from August 9 to 17 to commemorate the 150th anniversary of Vande Mataram under Phase-III, alongside the Har Ghar Tiranga Campaign 2026. Akashvani Jammu Correspondent reports that a host of patriotic and public-participation activities have been planned across the district at District Headquarters, Sub-Divisions, Tehsils, Blocks and Panchayat levels.

**RABINDRANATH THAKUR**

The nation is remembering Nobel laureate and composer of our national anthem Rabindranath Thakur on his 85th death anniversary today. Popularly known as Gurudev, passed away on 7 August 1941, corresponding to 22 Shravan in the Bengali calendar. On the occasion, people across West Bengal and other parts of the country are paying tribute to the poet, philosopher, composer and Asia's first Nobel laureate. Special programmes are being organised at Jorasanko Thakurbari in Kolkata, Rabindranath Thakur's ancestral home, and at Santiniketan, featuring recitations, music and discussions on his life and works.

Gurudev's songs, poems and writings continue to have a profound influence on Bengali culture and remain an enduring part of India’s literary heritage. He will be remembered not only as a poet but as a visionary whose humanist ideals and artistic brilliance continue to shape cultural identity and inspire new generations.